క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం ఫోర్ట్: గ్రామీణ వైద్యుల సంఘం రూపొందించిన 2024 క్యాలెండర్‌ను విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం తన స్వగృహంలో ఆవిష్కరించారు. గ్రామీణ వైద్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దె చిరంజీవి, జోనల్ గౌరవ అధ్యక్షుడు ఎం.తిరుపతిరావు, కోశాధికారి ఉమాశంకర్, సహాయ కార్యదర్శి ఎం.రమణ, తాడ్డి సీతారామ్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులకు నగదు అందజేస్తున్న గురుస్వామి శ్రీరామశర్మ

చీపురుపల్లి: స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం సమీపంలో నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయానికి అయ్యప్పల గురుస్వామి చిట్టూరు శ్రీరామశర్మ రూ.1,00,311 విరాళం ఇచ్చా రు. స్థానిక ఉమానీలకంఠే శ్వరస్వామి దేవస్థానంలో ఆలయ నిర్మాణ ట్రస్టు బోర్డు సభ్యు లు అప్పికొండ ఆదిబాబు, గంట్యాడ విష్ణుమూర్తి, ఎస్.వి.జి.శ్రీనివాసరావు, దాసరి రవి శంకర్, దిలీప్‌కుమార్ ధనుకాలకు సోమవారం నగదు అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ తన మిత్రుడు కల్లికాటిల్ ప్రభాకరణ్ నాయర్ జ్ఞాపకార్థం ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందజేసినట్లు చెప్పారు. కల్లికాటిల్ సుందర్, వెంకటేష్, గురుస్వాములు గొర్లె ఆనందరావు, కృష్ణ, లోలుగు రామచంద్రరావు, గవిడి నాగరాజు, రెడ్డి లక్ష్మణ, పాండ్రంకి గణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో క్యూలో ఉన్న భక్తులు

గజపతినగరం: నూతన సంవత్సరంలో తొలిరోజును పురస్కరించుకుని మండల కేంద్రంలో ఆలయాలకు భక్తులు సోమవారం క్యూకట్టారు. స్థానిక ఉమారామలింగేశ్వర స్వామి, వేంకటేశ్వరస్వామి, సీతారా ముల ఆలయాల్లో అర్చకులు భక్తులతో ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేయించారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్



విజేతలకు షీల్డ్స్ అందజేస్తున్న ఎస్ఎంఎస్ పరిశ్రమ డైరెక్టర్ గోపి

చీపురుపల్లిరూరల్(గరివిడి): క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎస్ఎంఎస్ ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమ డైరెక్టర్ వాకాడ గోపి అన్నారు. గరివిడి పట్టణంలోని రామేశ్వరి కాలనీకి చెందిన యువకుడు సుధీర్ జ్ఞాపకార్థం సోమవారం షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. పోటీల్లో ప్రథ మ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.రిఫరీలుగా కోరాడ వేణు,ప్రేమ్‌కుమార్‌సింగ్ వ్యవహరించారు. టోర్నమెంట్ నిర్వాహకులు సునీల్, బుజ్జి, పరుశునాయుడు, సురేష్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ



కొత్తవలస జంక్షన్‌లో ర్యాలీ చేస్తున్న రామ భక్తులు

కొత్తవలస: అయోధ్యలోని రామ జన్మభూమిలో నిర్మించిన రామమందిరంలో ఈనెల 22న బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట చేయనున్న నేపథ్యంలో రామ భక్తులు మండల కేంద్రంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. రామ జన్మభూమి నుంచి తీసుకువచ్చిన అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట రోజున సూర్యాస్తమయం అయిన తర్వాత ఇళ్ల ముందు అంతా దీపాలను వెలిగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రచారకర్తలు కొరుపోలు అప్పారావు, సీహెచ్.అప్పారావు, ఎం.త్రినాథరావు,ఎం.తాత తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి...

- నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు
- వాడవాడలా నూతన సంవత్సర వేడుకలు
- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల నివాసంలో సంబరాలు



విజయనగరం: చిన్న శ్రీను సోల్జర్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న మజ్జి సిరి సహస్ర



డెంకాడ: నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు



విజయనగరం: డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నివాసంలో కేక్ కట్ చేస్తున్న డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఈశ్వర్ కౌశిక్



విజయనగరం అర్బన్: కలెక్టర్ నాగలక్ష్మికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఏపీఎన్‌జీజీ ప్రతినిధులు



విజయనగరం: సేవా కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఘోషాస్పత్రిలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రావణి



విజయనగరం: కార్పొరేషన్ కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది



విజయనగరం అర్బన్: నూతన సంవత్సర శుభాకాంక్షలు అందుకుంటున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు



పూసపాటిరేగ: ఎంపీపీ కల్యాణికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తున్న ప్రజాప్రతినిధులు

డెంకాడ: నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆకాంక్షించారు. మండలంలోని మోపాడలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. డెంకాడ, భోగాపురం, పూసపాటిరేగ, నెల్లిమర్ల మండలాలతో పాటు నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఇతర పాలకవర్గాల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బడ్డుకొండకు శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేయడంతో మోపాడలో సందడి వాతావరణం కనిపించింది. కార్యక్రమంలో డెంకాడ, పూసపాటిరేగ మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బంటుపల్లి వాసుదేవరావు, పతివాడ అప్పలనాయుడు, జెడ్పీటీసీ సభ్యురాలు బడుకొండ లక్ష్మి, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, డెంకాడ, పోలిపల్లి రైతు సహకార సొసైటీల అధ్యక్షులు రొంగలి కనకసింహాచలం, బాలి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, నాలుగు మండలాలకు చెందిన పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్ ఇంట సందడి..

విజయనగరం: విజయనగరం జిల్లా కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. 2024 సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా నగరంలో పండగ వాతావరణం నెలకొంది. ఉదయం నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర్‌కౌశిక్ భారీ కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఘోషాస్పత్రికి చేరుకున్న మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి బాలింతలు, గర్భిణులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, ఏఎంసీ చైర్‌పర్సన్ శశిభార్గవి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కమిషనర్ నివాసంలో..

నూతన సంవత్సరంలో నగరం మరింత అభివృద్ధి దిశగా పయనించాలని కార్పొరేషన్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు ఆకాంక్షించారు. ఆయన నివాసంలో జరిగిన వేడుకల్లో వివిధ విభాగాల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

చిన్న శ్రీను సోల్జర్స్ ఆధ్వర్యంలో....

చిన్న శ్రీను సోల్జర్స్ ఆధ్వర్యంలో నగరంలోని ధర్మపురిలో వేడుకలు ఘనంగా జరిగాయి. అధిక సంఖ్యలో విచ్చేసిన చిన్నారుల మధ్య అధ్యక్షురాలు సిరిసహస్ర కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సభ్యులకు సూచించారు. అనంతరం జెడ్పీ కార్యాలయంలో చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, సోల్జర్స్ సంస్థ ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

కలెక్టర్ చాంబర్‌లో..

విజయనగరం అర్బన్: కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని ఏపీ ఎన్‌జీఓ ప్రతినిధులు ఆమె కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జె.మురళి, ఎ.సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీవీ రమణ, తదితరులున్నారు.

ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు..

విజయనగరం అర్బన్: రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావును పలువురు జిల్లా అధికారులు, పలు గిరిజన సంఘాలకు చెందిన ప్రతినిధులు ఆయన క్యాంపు కార్యాలయంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్‌డీ అనిత, గిరిజన సంక్షేమ అధికారి చంద్రశేఖర్, గిరిజన సంక్షేమ వార్డెన్ల సంఘ ప్రతినిధులు, పలు ప్రజాసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు కలిశారు.

ఘనంగా..

పూసపాటిరేగ: మండల కేంద్రమైన పూసపాటిరేగతో పాటు పలు గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రెల్లివలసలో ఎంపీపీ మహంతి కల్యాణికి పలువురు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఎం. రాధికకు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఇ.భాస్కరరావుకు ఆయా శాఖల ఉద్యోగులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. చల్లవానితోటలో మాజీ ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడు, రెల్లివలసలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడుకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు మహంతి జనార్ధనరావు, ఎస్. సత్యనారాయణరాజు, అల్లాడ రమేష్, ఎంకే మోహన్, ఇజ్జిరోతు రామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సంపత్ వినాయకస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



సంపత్ వినాయకస్వామి ఆలయ ప్రాంగణంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరంలోని కొత్తపేటలో గల సంపత్ వినాయకస్వామి ఆలయంలో జెడ్పీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భార్య పుష్పాంజలి, కుమార్తె సిరి సహస్ర, కుమారుడు సాయి మోహిత్‌లతో స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు మజ్జి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఆలయ ధర్మకర్త యడ్ల పైడిరాజు స్వాగతం పలకగా... వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఇంటింటి కుళాయి పనులకు శంకుస్థాపన



ఇంటింటి కుళాయి పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ పూడిక నూకరాజు

భోగాపురం: జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముంజేరు గ్రామంలో రూ.54.4 లక్షలతో ఏర్పాటు చేయనున్న ఇంటింటి కుళాయి పనులకు సర్పంచ్ పూడిక నూకరాజు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చాలాకాలం నుంచి ముంజేరు గ్రామస్తులు తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారని.. ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి సహకారంతో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పిడుగు సత్యనారాయణ, గ్రామ పెద్దలు పిడుగు రాంబాబు, జక్కంపూడి రాంబాబు, లింగం తోటరావు, పిడుగు తవుడు, లింగం దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వినూత్న నిరసన



నగర పంచాయతీ కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలతో నిరసన తెలియజేస్తున్న కార్మికులు

నెల్లిమర్ల: నగర పంచాయతీ కార్మికులు సోమవారం వినూత్న నిరసన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కొద్ది రోజులుగా నగర పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. నిరసన శిబిరం ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీఐటీయూ నాయకులు టీవీ రమణ, యూఎస్ రవి కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కార్మికులను పర్మినెంట్ చేయడం, సమాన పనికి సమానవేతనం అమలు చేయడంతో పాటు సీపీఎస్ రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కిల్లంపల్లి రామారావు, మున్సిపల్ యూనియన్ నాయకులు టి.బాబూరావు, బి. హరిబాబు, జె. శ్రీను, బి. రాము, టి. లక్ష్మి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ షెడ్యూల్ ఖరారు

చీపురుపల్లి: వైఎస్సార్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా పెంచిన పింఛన్ డబ్బుల లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్ ఖరారయ్యింది. జనవరి నెల నుంచి పింఛన్ డబ్బులను రూ.3 వేలకు పెంచనున్నట్లు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. నియోజకవర్గంలో ఈనెల 4న మెరకముడిదాం మండలంలోను, 5న చీపురుపల్లి, 6న గరివిడి, 8న గుర్ల మండలాల్లో పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అతిథులుగా హాజరుకానున్నారు.

నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష 2.0

చీపురుపల్లి: ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 షెడ్యూల్ ఖరారయ్యిందని ఇన్‌చార్జి ఎంపీడీఓ జి.గిరిబాల సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 2 నుంచి మే 7 వరకు ప్రతీ వారం సచివాలయాల వారీగా జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 2న మండలంలోని రామలింగాపురం, 9న రావివలస, 23న మెట్టపల్లి, 30న గొల్లలపాలెం సచివాలయా ల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఫిబ్రవరి 6న కరకాం , 13న ఇటకర్లపల్లి, 20న నిమ్మలవలస సచివాలయాల్లో, మార్చి 5న పర్ల, 12న పి.కె.పాలవలస, 19న అలజంగి, 26న పెదనడిపల్లి సచివాలయాల పరిధిలో వైద్య శిబిరాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఏప్రిల్ 2న పేరిపి, 8న జి.అగ్రహారం, 16న చీపురుపల్లి, 23న వంగపల్లిపేట, 30న విజయకాలనీ, మే 7న చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి..

- ఎస్పీ దీపిక



ఎస్పీ దీపికకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు, తదితరులు



పోలీస్ కార్యాలయ సిబ్బందితో ఎస్పీ దీపిక

విజయనగరం క్రైమ్: నిర్దేశించిన లక్ష్యాలను నూతన సంవత్సరంలో చేరుకోవాలని ఎస్పీ ఎం. దీపిక ఆకాంక్షించారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయ ప్రాంగణంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా ప్రజలంతా శాంతియుత వాతావరణంలో జీవించే విధంగా పోలీసులు చేపట్టే చర్యలకు ప్రజలు కూడా తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు బాధ్యత కలిగిన పౌరులుగా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా ఎస్పీని ఎస్ఈబీ అదనపు ఎస్పీ ఎస్. వెంకటరావు, ఏఆర్ అదనపు ఎస్పీ ఎం.ఎం సాల్మన్, విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావు, బొబ్బిలి డీఎస్పీ పి.శ్రీధర్, చీపురుపల్లి డీఎస్పీ ఎఎస్.చక్రవర్తి, ట్రాఫిక్ డీఎస్పీ డి.విశ్వనాథ్, ఏఆర్ డీఎస్పీ యూనివర్స్, పలువురు పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఇతర శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలు, పలువురు సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది , జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ మహేంద్ర, పోలీసు కార్యాలయ పర్యవేక్షకులు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

కమ్మేసిన పొగమంచు



విజయనగరం మండలం పినవేమలిలో అపరాలపై కురుస్తున్న మంచు

విజయనగరం ఫోర్ట్: జిల్లా కేంద్రంతో పాటు పట్టణ పరిసరాల్లో సోమవారం ఉదయం 8 గంటల వరకు పొగమంచు విపరీతంగా కురిసింది. రహదారులపై ఎదురుగా వచ్చేవారు కూడా కనిపించకపోవడంతో వాహనదారులు లైట్లు వేసుకుని మరీ రాకపోకలు సాగించాల్సి వచ్చింది. పంట పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బంది పడ్డారు. ఇదిలా ఉంటే పొగ మంచు వల్ల అపరాల పూత మాడిపోతుందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



నెలివాడలో ప్రచారం చేస్తున్న ప్రబోధ సేవా సమితి సభ్యులు

బొండపల్లి: హిందూ ప్రచార ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని నెలివాడ, కెరటాం, బిల్లలవలస గ్రామాల్లోత్రైతసిద్ధాంత భగవద్గీతపై సోమవారం ఇంటింట ప్రచారం నిర్వ హించారు. ప్రబోధ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు శంకరరావు మాట్లాడుతూ సృష్టికి మూలం, వాటి రహస్యాలు త్రైతసిద్ధాంతంలో ఉన్నా యన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ, వారికి సహాయపడడం, సేవలు అందించడం ద్వారానే ముక్తిమార్గం పొందవచ్చని చెప్పారు. ప్రబోధ సేవా సమితి సభ్యులు సి.వి.ఎస్.నాయుడు, శ్రీను, లోకేష్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.